# రాజస్థాన్ నుంచి హైదరాబాద్‌కు డ్రగ్ స్మగ్లింగ్

- ట్రావెల్ బస్సులో డ్రగ్ రవాణా
- ఇద్దరి అరెస్టు.. రూ.56 లక్షల సొత్తు స్వాధీనం
- సమన్వయంతో డ్రగ్స్ అణిచివేత
- డ్రగ్ కేసుల్లో పట్టుబడితే 10 నుంచి 20 ఏండ్ల జైలు శిక్ష



సిటీబ్యూరో, డిసెంబర్ 18 (నమస్తే తెలంగాణ): రాజస్థాన్ నుంచి హైదరాబాద్‌కు ట్రావెల్ బస్సుల్లో డ్రగ్స్ రవాణా చేస్తున్న ఇద్దరు అంతర్రాష్ట్ర డ్రగ్ స్మగ్లర్లను మల్కాజిగిరి ఎస్‌ఓటీ పోలీసులు అరెస్టు చేశారు. న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా హైదరాబాద్‌కు డ్రగ్స్‌ను స్మగ్లింగ్ చేస్తున్న ముఠాను పట్టుకొని.. నగరంలోకి డ్రగ్స్ రాకుండా అడ్డుకున్నారు. నిందితుల నుంచి రూ. 56 లక్షల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. సోమవారం ఎల్బీనగర్‌లోని సీపీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాచకొండ సీపీ సుధీర్‌బాబు వివరాలను వెల్లడించారు. రాజస్థాన్ జోదాపూర్‌కు చెందిన శశిపాల్ బిష్ణోయ్‌పై గతంలో డ్రగ్ స్మగ్లింగ్ కేసులు ఉన్నాయి. అదే ప్రాంతానికి చెందిన మదన్‌లాల్ బిష్ణోయ్ గతంలో జీవీఆర్ ట్రావెల్స్‌లో ఆఫీస్ అస్టెంట్‌గా పనిచేశాడు. ఆ సమయంలో శశిపాల్ పరిచయమయ్యాడు. ఇద్దరు స్నేహితులుగా మారారు. దీంతో పాటు ఈ ట్రావెల్స్‌లో ఒక బస్సును మదన్‌లాల్ ఎంగేజ్ చేశాడు. ఈ క్రమంలో ట్రావెల్స్‌తో మంచి సంబంధాలు ఉండటంతో పాటు వీరిద్దరికీ ఓపియం, పప్పీ స్ట్రా సప్లై డీలర్స్‌తో మంచి పరిచయాలు ఉన్నాయి. ఈ క్రమంలోనే హైదరాబాద్‌కు శశిపాల్ గతంలో డ్రగ్స్ సరఫరా చేస్తూ గతేడాది నవంబర్‌లో నేరేడ్‌మెట్ పోలీసులకు పట్టుబడ్డాడు. జైలు నుంచి బయటకు వచ్చిన తరువాత మదన్‌లాల్‌తో కలిసి డ్రగ్ దందా చేసేందుకు ప్లాన్ చేశాడు. ట్రావెల్స్ నిర్వాహకులతో మదన్‌లాల్‌కు పరిచయం ఉండటంతో ఇద్దరు కలిసి రాజస్థాన్‌లో డ్రగ్స్ కొని హైదరాబాద్‌లో దానిని విక్రయించేందుకు ప్లాన్ చేశారు. ఇందులో భాగంగా రాజస్థాన్ నుంచి మూడున్నర కిలోల ఓపియం, 45 గ్రాముల పప్పీ స్ట్రా పౌడర్‌ను కొని హైదరాబాద్‌కు బయలుదేరారు. సోమవారం ఉదయం ఎస్‌ఆర్‌నగర్‌లో కుషాయిగూడ పోలీసులతో కలిసి మల్కాజిగిరి ఎస్‌ఓటీ డీసీపీ గిరిధర్ నేతృత్వంలో ఇన్‌స్పెక్టర్ రాములు బృందం బస్సులలో తనిఖీలు నిర్వహించగా.. ఈ ఇద్దరు పట్టుబడ్డారు. ఇద్దరిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి డ్రగ్స్, రూ. 2,80,500 నగదు, ఒక ద్విచక్ర వాహనం, రెండు సెల్‌ఫోన్లు, ఒక ట్రావెల్ బ్యాగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. కాగా, రాజస్థాన్‌కు చెందిన నిందితులకు అంతర్జాతీయ స్థాయిలో ఏమైనా సంబంధాలు ఉన్నాయా..? అనే కోణంలో కూడా దర్యాప్తు చేస్తామని సీపీ తెలిపారు.

### శిక్షల శాతం పెంచుతాం..

శిక్షల శాతాన్ని పెంచడంపై దృష్టి పెడతామని సీపీ సుధీర్‌బాబు తెలిపారు. ఈ అంశంపై సిబ్బందికి శిక్షణ కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం శిక్ష శాతం 22 ఉన్నదని, దీనిని 80 శాతానికి పైగా తీసుకెళ్లాలన్నారు. డ్రగ్స్ అణిచివేతపై ట్రై పోలీస్ కమిషనరేట్ల పోలీసులు, టీన్యాబ్‌తో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తున్నామన్నారు. డ్రగ్ కేసుల్లో పట్టుబడితే 10 నుంచి 20 ఏండ్ల జైలు శిక్ష పడుతుందని తెలిపారు.

## యువత మత్తుపదార్థాల జోలికి వెళ్లొద్దు

**కళాశాలలో అవగాహన కార్యక్రమాలు : సీపీ సుధీర్‌బాబు**

సిటీబ్యూరో, డిసెంబర్ 18 (నమస్తే తెలంగాణ): డ్రగ్స్ రవాణా, వినియోగంపై ఉక్కుపాదం మోపుతామని రాచకొండ సీపీ సుధీర్‌బాబు తెలిపారు. ఎన్డీపీఎస్ కేసుల్లో ప్రొసిజరల్ ఎక్సలెన్స్ అనే అంశంపై సోమవారం బండ్లగూడలోని జీఎస్‌ఐ ఆడిటోరియంలో సెమినార్, ఆ తరువాత వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనరేట్‌లోని ఇన్‌స్పెక్టర్, పైస్థాయి అధికారులు పాల్గొన్నారు. నిషేధిత డ్రగ్ కేసుల్లో దర్యాప్తు అధికారులకు సహకరించే హ్యాండ్ బుక్ మ్యాన్‌వల్‌ను విడుదలజేసి, వారికి అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. రాచకొండ పరిధిలో డ్రగ్స్ రవాణా, వినియోగం, విక్రయాలపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. చెక్‌పోస్టుల వద్ద తనిఖీలతో పాటు ప్రత్యేకంగా ఎస్‌ఓటీ బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. నిషేధిత డ్రగ్స్ సరఫరా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాలను అణిచివేయాలని, వారిపై పీడీ యాక్టు ప్రయోగించాలని సూచించారు. యువత మత్తు పదార్థాల బారిన పడటంతో బంగారు భవిష్యత్తు నాశనం అవుతోందని, వారి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మత్తు పదార్థాలు విచ్ఛిన్నం చేస్తున్నాయని కమిషనర్ పేర్కొన్నారు. నిషేధిత మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాల పట్ల యువతకు అవగాహన కల్పించేలా కళాశాలల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సమావేశంలో మల్కాజిగిరి, ఎల్బీనగర్, మహేశ్వరం, ఎస్‌ఓటీ డీసీపీలు డి.జానకీ, సాయిశ్రీ, శ్రీనివాస్, గిరిధర్, మురళీధర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ముగిసిన రైల్వే ప్రత్యేక భద్రత డ్రైవ్

*60 కిలోల గంజాయి, 931 మద్యం బాటిళ్లు స్వాధీనం : పలువురిపై కేసులు నమోదు*

సిటీబ్యూరో, డిసెంబర్ 18 (నమస్తే తెలంగాణ) : దక్షిణ మధ్య రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పీఎఫ్) ఆధ్వర్యంలో ప్రయాణికుల భద్రత, రక్షణ అనే అంశంపై ఈ నెల 1 నుంచి 15 వరకు నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్ ముగిసింది. ఈ డ్రైవ్‌లో భాగంగా అనేక విజయాలు సాధించారు. ఈ వివరాలను అధికారులు వెల్లడించారు. రూ.15 లక్షల విలువైన 60 కిలోల గంజాయిని ఆర్‌పీఎఫ్ జవాన్లు పట్టుకున్నారు. జవాన్ల అప్రమత్తం వల్ల 64,523 విలువైన 931 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ఆరుగురిని అరెస్టు చేశారు. ఆర్‌పీఎఫ్ ఆధ్వర్యంలో 1,34,340 విలువైన రైల్వే సామగ్రిని దొంగల బారి నుంచి రక్షించారు. రైల్వే సొత్తను దొంగిలించే ప్రయత్నం చేసిన 24 మందిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. కొనసాగింపుగా.. 635 రైల్వే రిజర్వేషన్ టికెట్ల అనధికార బుకింగ్‌పై మోసం చేసిన 24 మందిపై కేసులు నమోదు చేసి, వారి నుంచి రూ.12,64,984 జప్తు చేశారు. డ్రైవ్‌లో భాగంగా స్టేషన్‌లలో ధూమపానం ఉల్లంఘనల కేసు, 897 మందిపై కేసులు బుక్ చేయడంతో పాటు రైళ్లపై రాళ్లదాడి వంటి చర్యలకు పాల్పడిన 20 మందిని, సిగ్నల్ కేబుళ్లను కత్తిరించడం, కమ్యూనికేషన్ విధానంలో జోక్యం చేసుకున్న 16 మంది, ఫుట్‌బోర్డు ప్రయాణం చేసిన 70 మంది ప్రయాణికులు, మహిళా కోచ్‌లో ప్రయాణం చేసిన 72 మంది పురుషులు, రైల్వే ఆవరణలో చెత్తను వేసినందుకు 290 మందిపై కేసులు నమోదు చేస్తూ రైల్వే అధికారులు నిర్ణయం తీసుకున్నారు.

## ప్రాణం తీసిన అతివేగం

- ఓ యువకుడి మృతి
- మరో ఏడుగురికి గాయాలు
- కారు డ్రైవింగ్ చేసిన యువకుడు తాసీల్దార్ కుమారుడు

ఎల్బీనగర్, డిసెంబర్ 18: అతివేగంతో దూసుకొచ్చిన కారు ఓ యువకుడి ప్రాణం తీసింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు యువకులు కూడా గాయపడ్డారు. అతివేగం వల్లే ఈ ప్రమాదం జరిగిందని, కారును ర్యాష్‌గా డ్రైవింగ్ చేసిన యువకుడు చౌటుప్పల్ తాసీల్దార్ హరికృష్ణ కుమారుడు సాయికార్తీక్‌గా పోలీసులు గుర్తించారు. ఈ ఘటన చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాజీవ్‌గాంధీనగర్‌లో జరిగింది. ఇన్‌స్పెక్టర్ నాగార్జున కథనం ప్రకారం.. శాతవాహన నగర్‌లో నివాసముంటున్న చౌటుప్పల్ తాసీల్దార్ హరికృష్ణ కుమారుడు సాయికార్తీక్ తన స్నేహితులు శరత్‌చంద్ర, మహేశ్, సురేశ్, నవీన్, రజినీకాంత్, నవీన్‌రెడ్డితో కలిసి మీర్‌పేట్‌లోని స్నేహితుడి బర్త్‌డే వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం రాత్రి ఒంటి గంట సమయంలో సాయి కార్తీక్ కారులో స్నేహితులను ఇండ్లలో వదిలేందుకు బయలు దేరారు. ఇన్నర్ రింగ్ రోడ్డులో అతివేగంతో వెళ్తూ రాజీవ్‌గాంధీనగర్ కమాన్ వద్ద రోడ్డు పక్కన నిలబడి ఉన్న చైతేష్ ( 27)ను ఢీకొట్టారు. అంతేవేగంతో ముందుకెళ్లి పక్కనే ఉన్న గోడను ఢీకొట్టారు. చైతేష్ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. గోడను ఢీకొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు యువకులు కూడా తీవ్రంగా గాయపడ్డారు. చైతేష్ మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. గాయపడిన యువకులను నగరంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. మరణించిన చైతేష్ కర్ణాటక వాసిగా గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## పోలీసుల విచారణలో మాజీ మంత్రి ఓఎస్డీ

సుల్తాన్ బజార్, డిసెంబర్ 18: రాష్ట్ర పశు సంవర్ధక శాఖలో ఫైళ్ళ మాయం కేసులో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఓఎస్‌డీ కల్యాణ్‌ను సోమవారం నాంపల్లి పోలీసులు విచారిస్తున్నట్లు తెలిసింది. కాగా, ఫైళ్ళు ఎలా మాయమయ్యాయి? అనే కోణంలో పోలీసులు దర్యాప్తును ప్రారంభించిన విషయం తెలిసిందే. కాగా ఓఎస్‌డీ కల్యాణ్‌ను విచారిస్తున్న నేపథ్యంలో పూర్తి వివరాలు తెలిపేందుకు పోలీసులు నిరాకరిస్తున్నారు.



బేగంపేట విమానాశ్రయంలో బొకే అందించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు స్వాగతం పలుకుతున్న గవర్నర్ తమిళి సై



బొకే అందించిన ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు



పోచంపల్లి ఇక్కత్ చీర అందించి రాష్ట్రపతికి స్వాగతం పలుకుతున్న పంచాయతీరాజ్ శాఖ మంత్రి అనసూయ సీతక్క



బొకే అందించి రాష్ట్రపతికి స్వాగతం పలుకుతున్న డీజీపీ రవి గుప్తా

## నకిలీ ట్రాఫిక్ పోలీసు అరెస్టు

వెంగళరావునగర్, డిసెంబర్ 18 : చలాన్లు పెండింగ్‌లో ఉన్నాయంటూ వాహనదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న నకిలీ ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను సోమవారం ఎస్‌ఆర్ నగర్ పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై రవిరాజ్ కథనం ప్రకారం.. కాప్రాకు చెందిన కె.శామ్యూల్ విక్టర్ కుమార్(43) బ్రౌన్ జాకెట్, ఖాకీ రంగు ప్యాంటు ధరించి పోలీసు అవతారమెత్తాడు. గ్రీన్‌ల్యాండ్స్ కూడలిలో ట్రాఫిక్ జరిమానాల పేరిట వసూళ్లకు పాల్పడుతున్నాడు. అనుమానం వచ్చిన వాహనదారులు అక్కడే ఉన్న ట్రాఫిక్ పోలీసులకు సమాచారమిచ్చారు. అక్కడికి వచ్చిన ట్రాఫిక్ పోలీసులు విక్టర్ కుమార్‌ను నకిలీ పోలీసుగా గుర్తించి, ఎస్‌ఆర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడు శామ్యూల్ విక్టర్‌ను అరెస్టు చేశారు.


यूनियन बैंक ऑफ इंडिया — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)

స్ట్రెస్డ్ అస్సెట్ మేనేజ్‌మెంట్ శాఖ, హైదరాబాద్
3వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, సుల్తాన్ బజార్, కోఠి, హైదరాబాద్ - 500095.
మొబైల్ నం. 9982011143.
Tel No: 040-24683303, 24683305, 24683310, 24683315, 24683316

**మెగా ఇ-వేలం**
**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.**

దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయిలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడుతుందని ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(ల)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర, బయానా మరియు బిడ్ పెంపుదల మొత్తం కూడా దిగువ తెలియజేయబడినవి.

**రుణగ్రహీత: 1) M/s కనకధార వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యంవహించు దాని లిక్విడేటర్–శ్రీ రాజేష్ చిల్లాలె,** ఇం.నం. 8-3-1114/1, కేశవ్ నగర్, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్-500073. 2) **శ్రీ పి. వెంకటేశ్వర రావు, తండ్రి పి. వెంకటప్పయ్య,** ఇం.నం. 6-2-10, ఫ్లాట్ నం. 402, టెంపుల్ వ్యూ రెసిడెన్సీ, లక్డీకాపూల్, హైదరాబాద్-500004, 3) **శ్రీ బి.వి. సుబ్బారావు, తండ్రి కొల్లం శెట్టి,** ఇం.నం. 11-5-413, ఫ్లాట్ నం. 302, భవ్యాస్ కృష్ణ రెసిడెన్సీ, రెడ్ హిల్స్, లక్డీకాపూల్, హైదరాబాద్-500004, 4) **శ్రీ. ఎ. రమేష్ బాబు, తండ్రి ఎ. రామచంద్రయ్య శెట్టి,** ఇం.నం. 3-4-483/2, ఫ్లాట్ నం. 402, శ్రీ వెంకట అనసూయాస్ అపార్ట్‌మెంట్స్, శ్రీనికుంజ్, బర్కత్‌పుర, హైదరాబాద్-500027. 5) **శ్రీ జి. మల్లయ్య, తండ్రి లేట్ బుచ్చయ్య,** ఇం.నం. 16-2-751/సి/4/ఎ/116, తిరుమల హిల్స్, వార్డ్-16, సర్కిల్-1, ఆస్మాన్‌గఢ్, హైదరాబాద్ - 500036, 6) **శ్రీ ఎన్. అంజిరెడ్డి, తండ్రి బంగారు రెడ్డి నలమలపు,** ఇం.నం. 13-1-101/601, e-సేవ మోతి నగర్ ప్రక్కన, హైదరాబాద్-500018, 7) **శ్రీ కె. సురేష్ బాబు, తండ్రి కె. సుబ్బారాయుడు,** ఫ్లాట్ నం. 401, 8-4-369, కనకధార మేఫెయిర్ రెసిడెన్సీ, ఎర్రగడ్డ, హైదరాబాద్ - 500018, 8) **శ్రీ టి. శ్రీనివాస్, తండ్రి సుబ్రహ్మణ్య సేతు,** ఫ్లాట్ నం. 301, ఇం.నం. 8-4-369/3, కనకధార మేఫెయిర్ రెసిడెన్సీ, ఎర్రగడ్డ, హైదరాబాద్ - 500018, 9) **లేట్ శ్రీ సి.హెచ్. కృష్ణ, తండ్రి చిన్నయ్య న్యాయ వారసులు,** 6-3-831/c, అమీర్‌పేట్, శాంతినగర్, హైదరాబాద్ - 500038, 10) **శ్రీ బి. ప్రసాద్ రెడ్డి, తండ్రి లక్ష్మీనారాయణ రెడ్డి,** 5-1263, దొరసానిపల్లి రోడ్, ప్రొద్దుటూర్, కడప, 11) **శ్రీ యస్. రమేష్ బాబు, తండ్రి శ్రీ వెంకట సుబ్బయ్య,** 13-1-101/601, e-సేవ మోతినగర్ ప్రక్కన, హైదరాబాద్ - 500018, 12) **శ్రీమతి జి. ధనలక్ష్మి, భర్త మల్లయ్య,** 16-2-751/సి/4/ఎ/116, తిరుమల హిల్స్, వార్డ్-16, సర్కిల్-1, ఆస్మాన్‌గఢ్, హైదరాబాద్-500036, 13) **శ్రీ సుశీల్ కుమార్ బన్సాల్, తండ్రి సత్యనారాయణ్ బన్సాల్,** 2-3-540/13 & 14, DV కాలనీ, మినిస్టర్ రోడ్, హైదరాబాద్ - 500003, 14) **శ్రీ రామ్ నివాస్ సింఘాల్, తండ్రి శివ్‌లాల్ సింఘాల్,** 2-3-551/16, DV కాలనీ, హైదరాబాద్ - 500003, 15) **శ్రీమతి పి. నాగలక్ష్మి, భర్త పి. వెంకటేశ్వర్ రావు,** ఇం.నం. 6-2-10, ఫ్లాట్ Bi, 402, టెంపుల్ వ్యూ రెసిడెన్సీ, లక్డీకాపూల్, హైదరాబాద్ - 500004, 16) **శ్రీ విష్ణు అగర్వాల్, తండ్రి లేట్ కిషన్ అగర్వాల్,** 1-8-215/30, PG రోడ్, సింధి కాలనీ, సికింద్రాబాద్ - 500003, 17) **శ్రీమతి బి. హరిత రావు, భర్త బి.వి. సుబ్బారావు,** ఇం.నం. 11-5-413, ఫ్లాట్ నం. 302, భవ్యాస్ కృష్ణ రెసిడెన్సీ, రెడ్ హిల్స్, లక్డీకాపూల్, హైదరాబాద్-500004. 18) **శ్రీ శ్యాంసుందర్ బన్సాల్, తండ్రి సత్యనారాయణ,** R/o. H.No.2-3-540/13/14, దేవి కాలనీ, మినిస్టర్ రోడ్, సికింద్రాబాద్ - 500003.

బకాయి మొత్తం: 30.09.2023 నాటికి **రూ. 1,58,78,01,298.00 (నూట యాభై ఎనిమిది కోట్ల డబ్బై ఎనిమిది లక్షల ఒక వేయి రెండు వందల తొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే)** మరియు దానిపై తదనంతర వడ్డీ, చార్జీలు మరియు వ్యయాలలో సహా)
(డిమాండ్ నోటీసు తేది: 09.07.2014 ప్రకారం 22.05.2019 నాటికి రూ. 22,64,56,862.00 (ఇరవై రెండు కోట్ల అరవై నాలుగు లక్షల యాభై ఆరు వేల ఎనిమిది వందల అరవై రెండు రూపాయలు మాత్రమే మరియు దానిపై తదనంతర వడ్డీ, ఛార్జీలు మరియు వ్యయాలతో సహా)

**ఆస్తి వివరణ : శ్రీమతి పి. నాగలక్ష్మి, భర్త వెంకటేశ్వర రావుకు** చెందిన హైదరాబాద్, లక్డీకాపూల్, టెంపుల్ వ్యూ రెసిడెన్సీ, ఇం.నం. 6-2-10 (పాత: F-10-10) కలిగిన ఇల్లు యొక్క 2400.00 చ.గజాల మొత్తం భూమి అవిభాజ్య వాటా, 60.0చ.గజాలు లేదా 50.16 చ.మీటర్ల విస్తీర్ణంతో సహా 1565.00 చ.అడుగుల ప్లింత్ ఏరియా విస్తీర్ణం (కామన్ ఏరియా కలుపుకుని), ఫ్లాట్ నం. 402. **సరిహద్దులు: ఉత్తరం:** ఇం.నం. 6-2-12, **తూర్పు:** రైల్వే ట్రాక్, **దక్షిణం:** ఇం.నం. 6-2-9, **పడమర:** ఇం.నం. 6-2-11&40 అడుగుల రోడ్, (718/99 డీడ్ తేది: 03.06.1999లో నిర్దేశించిన ప్రకారం ఆస్తి వివరణ).

GPS కో-ఆర్డినేట్స్: 17.404585 78.462354 — స్వాధీనత రకం: లాంఛనప్రాయ స్వాధీనం

**రిజర్వు ధర: రూ. 1,21,71,000/- బయానా: రూ. 12,17,100/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 1,50,000/-**

**బయానా దాఖలు కొరకు ఆఖరి తేది: ఇ-వేలం ప్రారంభ సమయం వరకు**

**రిజిస్ట్రేషన్, లాగిన్ మరియు బిడ్డింగ్ నియమాల కొరకు దిగువ సైట్స్ దర్శించండి.**
రిజిస్ట్రేషన్ సంబంధిత విచారణల కొరకు **ibapiop@mstcecommerce. com**కు ఇమెయిల్ చేయవలెను.
బయానా చెల్లింపు/వాపసు సంబంధిత విచారణల కొరకు **ibapifin@mstcecommerce. com**కు ఇమెయిల్ చేయవలెను.
రిజిస్ట్రేషన్, లాగిన్ మరియు బిడ్డింగ్ నియమాలు కొరకు దర్శించండి: **https://www. mstcecommerce.com/auctionhome /ibapi/index.jsp".** మరియు "Buyer Guide for Login and Registration" క్లిక్ చేయండి.

**ఇ-వేలం తేది మరియు సమయం: 25.01.2024న మ॥ 12.00 గం. నుండి సా॥ 5.00 గం. మధ్య**
**(10 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో)**

తేది: 16-12-2023,
ప్రదేశం: హైదరాబాద్.

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
SAM శాఖ హైదరాబాద్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా